పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..

మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..

సోమవారం MONDAY 10.6.2024 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 8+10+4 Pages: 8+10+4 | సంపుటి (Volume): 14 ॥ సంచిక (Issue): 05 ॥ వెల (Price) రూ.6.50

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline

# రైతుకు భరోసా ఇవ్వండి

## వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో బోనస్‌పై ప్రభుత్వాన్ని నిలదీస్తాం: హరీశ్

- షరతులు లేకుండా రైతు భరోసా అందించాలి
- ఎరువులు, విత్తనాలను అందుబాటులో ఉంచాలి
- వ్యవసాయంపై కాంగ్రెస్ సర్కారుకు చిన్నచూపు
- పామ్ దిగుమతిపై కేంద్రం కస్టమ్ డ్యూటీ పెంచాలి
- మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు

*రైతు భరోసా విషయంలో కాంగ్రెస్ విధానం ఏమిటో స్పష్టం చేయాలి. షరతులు లేకుండా ఎకరానికి రూ.7,500 చొప్పున రైతు భరోసా నిధులు విడుదల చేయాలి. ఎన్నికల కోడ్ ముగిసింది కాబట్టి ప్రజా సమస్యలు, రైతు సమస్యలపై దృష్టి పెట్టాలి. జనుము, జీలుగ, పచ్చిరొట్ట విత్తనాలు రైతులకు అందుబాటులో ఉంచాలి.*

– హరీశ్‌రావు



సిద్దిపేట జిల్లా అక్కెనపల్లి గ్రామంలో రైతు తిప్పని నాగేందర్ ఆయిల్‌పామ్ తోటలో కొబ్బరికాయలు కొట్టి మొదటి పంట గెలలు తీస్తున్న మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు

సిద్దిపేట అర్బన్, జూన్ 9: అన్నదాతకు తక్షణమే రైతు భరోసా కింద పంట పెట్టుబడి సాయం అందించాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు డిమాండ్ చేశారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం అక్కెనపల్లి గ్రామంలో ఆదివారం ఆయిల్‌పామ్ రైతులు మొదటి పంట గెలలు కోసే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతుల పంట బోనస్ అమలు కోసం వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో రైతుల తరపున బీఆర్‌ఎస్ పోరాడుతుందని పేర్కొన్నారు. వానకాలం వచ్చినా పంట పెట్టుబడి సాయంపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించడమే లేదని విమర్శించారు. రైతు భరోసా విషయంలో కాంగ్రెస్ విధానం ఏమిటో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. ఎలాంటి షరతులు లేకుండా ఎకరానికి రూ.7,500 చొప్పున రైతు భరోసా నిధులు విడుదల చేయాలని కోరారు. ఎన్నికల కోడ్ ముగిసినందున ప్రజా సమస్యలపై, రైతు సమస్యలపై దృష్టి పెట్టాలని సూచించారు. జనుము, జీలుగ, పచ్చిరొట్ట విత్తనాలు దొరకడం లేదని రైతులు ఆందోళనకు దిగుతున్నారని, వ్యవసాయం పట్ల రాష్ట్ర ప్రభుత్వం చిన్నచూపు చూస్తున్నదని విమర్శించారు. వెంటనే రాష్ట్రమంతా పచ్చిరొట్ట విత్తనాలు, ఎరువుల కొరత రాకుండా అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. ఆయిల్‌పామ్ రైతుల పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. గతంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం క్రాప్ › 2వ పేజీలో

## కొడంగల్ లిఫ్ట్‌తో ఆర్థిక భారం!

**ప్రెషర్ మెయిన్స్‌తో 52 కోట్లు అదనం.. అదీగాక మెయింటెనెన్స్ ఖర్చులు ఎక్స్‌ట్రా**

**భారీగా పెరిగిన ఎత్తిపోతల బడ్జెట్.. ఉద్దండాపూర్ నుంచి ప్రతిపాదనలున్నా పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వం**

**పంప్‌హౌస్‌ల నిర్మాణం, ఎరక్షన్‌కూ అదే సమయం పడుతుందన్న అధికారులు**

**టన్నెల్ నిర్మాణం ఆలస్యమవుతుందని సాకులు.. అయినా లిఫ్ట్ చేపట్టడంలో మతలబేమిటి?**

› 3



# ఆర్‌ఆర్‌ఆర్‌కు రుణబంధం!

## భూసేకరణకు తప్పని రుణ సేకరణ

**రైతులకు పరిహారం చెల్లించాకే టెండర్లకు అవకాశం.. అప్పుల కోసం ప్రభుత్వం తంటాలు**

*రీజనల్ రింగురోడ్డు(ఆర్‌ఆర్‌ఆర్) భవితవ్యం బ్యాంకులు ఇచ్చే రుణ సహాయంపైనే ఆధారపడి ఉన్నది. భూసేకరణకు అయ్యే ఖర్చులో సగం వ్యయం రాష్ట్ర ప్రభుత్వం భరించాల్సి ఉండగా, ఆ మొత్తం కోసం ప్రభుత్వం బ్యాంకులతోపాటు వివిధ ఫైనాన్స్ సంస్థలను సంప్రదిస్తున్నది. చెల్లించాల్సిన మొత్తంలో కొంతైనా జాతీయ రహదారుల శాఖ(ఎన్‌హెచ్‌ఏఐ)కి చెల్లిస్తే టెండర్లు పిలిచేందుకు వీలు కలుగుతుంది. దీంతో ప్రభుత్వం అప్పు కోసం నానా తంటాలు పడుతున్నది.*

*మొత్తం 348 కిలోమీటర్ల పొడవైన ఆర్‌ఆర్‌ఆర్ నిర్మాణానికి సుమారు 10వేల ఎకరాల వరకూ భూసేకరణ చేయాల్సి ఉంది. ఉత్తర భాగం 158.65కిలోమీటర్లకు సుమారు 4,600ఎకరాలు, దక్షిణ భాగం 189.02కిలోమీటర్లకు మరో 5400ఎకరాల వరకూ సేకరించాల్సి ఉంది. భూసేకరణకు మొత్తం ఐదున్నర వేల కోట్ల వరకు ఖర్చవుతుందని అంచనా.*

హైదరాబాద్, జూన్ 9(నమస్తే తెలంగాణ): కేంద్ర ప్రభుత్వంతో కుదిరిన ఒప్పందం ప్రకారం రోడ్డు నిర్మాణ ఖర్చు పూర్తిగా కేంద్రమే భరించనుండగా, భూసేకరణ ఖర్చులో మాత్రం రాష్ట్ర ప్రభుత్వం సగం భరించాల్సి ఉంది. దీంతో భూసేకరణకు రాష్ట్ర వాటాకింద రెండున్నర నుంచి మూడు వేల కోట్ల వరకూ రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తేనే ఆర్‌ఆర్‌ఆర్ ప్రాజెక్టు ముందుకు సాగుతుంది. అయితే రోడ్డు నిర్మాణానికి ఉత్తర, దక్షిణ భాగాలుగా విభజించి పనులు చేపడుతున్నందున ముందుగా ఉత్తర భాగాన్ని చేపడుతున్నారు. ఉత్తర భాగంలో 158.65కిలోమీటర్ల రోడ్డు కోసం సుమారు 4600ఎకరాలు సేకరించాల్సి ఉండగా, అందులో ఇప్పటికే 3.5వేల ఎకరాల సేకరణ పూర్తయింది. మిగిలిన 1000ఎకరాల్లో సుమారు 200ఎకరాలు అటవీభూమి ఉంది. అటవీభూమికి బదులుగా మరోచోట అటవీశాఖకు భూమి ఇచ్చేందుకు ప్రభుత్వం ఇప్పటికే › 2వ పేజీలో




## 8 ఏండ్లకు అగ్నివీరుల సర్వీసు?

**60-70% మంది పర్మినెంట్!**

**స్కీమ్‌లో మార్పులకు యోచన**

**అగ్నిపథ్‌ను సమీక్షించాలని ఇటీవలే డిమాండ్ చేసిన ఎన్డీయే మిత్రపక్షాలు**

న్యూఢిల్లీ, జూన్ 9: సాయుధ దళాల్లో నియామకాల కోసం మోదీ సర్కారు తీసుకొచ్చిన అగ్నిపథ్ పథకంలో మార్పులు చేయాలని ఆర్మీ యోచిస్తున్నది. స్కీమ్‌లో భాగంగా నియమితులయ్యే జవాన్ల కనీస సర్వీస్ కాలాన్ని పెంచాలని భావిస్తున్నది. ప్రస్తుతం నాలుగేండ్లుగా ఉన్న సర్వీసును 7–8 ఏండ్లకు పెంచాలని, అదే విధంగా అగ్నివీరుల్లో 60–70 శాతం మందిని పర్మినెంట్ చేసేలా ఆర్మీ సీనియర్ అధికారులు సిఫార్సులు చేసినట్టు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ఈ మేరకు సైన్యం ఉన్నతాధికారుల్లో చర్చలు జరుగుతున్నాయని చెప్పాయి. కాగా, అగ్నిపథ్ పథకాన్ని సమీక్షించాలని ఎన్డీయే మిత్రపక్షాలైన జేడీయూ, ఎల్జేపీ ఇటీవలే డిమాండ్ చేసిన సంగతి తెలిసిందే. టెక్నికల్ గ్రేడుల్లో ప్రవేశించే అర్హత వయసును 23 ఏండ్లకు పెంచాలని, ట్రైనింగ్ సమయంలో అంగ వైకల్యం సంభవిస్తే ఎక్స్‌గ్రేషియా, విధి నిర్వహణలో భాగంగా అగ్నివీర్ చనిపోతే బాధిత కుటుంబానికి జీవనాధార భత్యం వంటి తదితర అంశాలు ఈ సిఫార్సుల్లో ఉన్నాయని అధికార వర్గాలు తెలిపాయి. మొత్తం మీద పింఛను మొత్తాన్ని తగ్గించుకోవడంతో పాటు, సైన్యంలో యువత అధికంగా ఉండాలనే ఉద్దేశంతో ఆర్మీ ఉన్నదని పేర్కొన్నాయి. సరిహద్దుల్లో శత్రు దేశాలు బలగాల మోహరింపు, సంసిద్ధతను పెంచుతున్న క్రమంలో అగ్నిపథ్ స్కీమ్‌లో సంస్కరణలు తీసుకురావాల్సిన అవసరం ఉన్నదని ఆర్మీ అధికారి ఒకరు అభిప్రాయపడ్డారు.

- మృగశిర జాతర



హైదరాబాద్‌లోని ముషీరాబాద్ చేపలమార్కెట్ ఆదివారం కొనుగోలుదారులతో కిటకిటలాడింది. మృగశిర కార్తె సందర్భంగా గత మూడు రోజుల్లో వంద టన్నుల చేపలు అమ్ముడవగా, ఆదివారం ఒక్కరోజే రికార్డు స్థాయిలో 50 టన్నులు చేపలు అమ్ముడుపోయాయి

## చేపా చేపా.. చెరువుకు తోవ్వేది?

- ఉచిత చేపల పంపిణీపై నీలినీడలు
- పథకం గురించి పట్టింపులేని ప్రభుత్వం
- వర్షాకాలం మొదలైనా.. టెండర్ల ఊసే లేదు
- 5 లక్షల కుటుంబాల ఉపాధికి గండి
- మళ్లీ చేపల దిగుమతుల ప్రమాదం

**మత్స్యకారులకు ఆర్థిక భరోసా కల్పించడంతో పాటు రాష్ట్రంలో చేపల ఉత్పత్తి పెంచేందుకు కేసీఆర్ ప్రభుత్వం చేపట్టిన ప్రతిష్ఠాత్మకమైన ఉచిత చేపపిల్లల పంపిణీ పథకంపై నీలినీడలు కమ్ముకున్నాయి. ఈ పథకం అమలుపై ప్రభుత్వం అనుసరిస్తున్న తీరు అనేక సందేహాలకు తావిస్తున్నది.**

హైదరాబాద్, జూన్ 9(నమస్తే తెలంగాణ): ఓవైపు వానకాలం మొదలైనప్పటికీ చేప పిల్లల పంపిణీ పథకం అమలుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు ఎలాంటి ప్రక్రియ చేపట్టలేదు. వాస్తవానికి ఇప్పటికే టెండర్ ప్రక్రియను ప్రారంభించాలి. జూలై చివర్లో లేదా ఆగస్టులో చేపల పంపిణీని ప్రారంభించాలి. కానీ ఇప్పటి వరకు పథకం అమలుకు టెండర్ ప్రక్రియ ఊసే లేకపోవడం గమనార్హం. కేసీఆర్ ప్రభుత్వం ప్రతియేటా మే నెలలో టెండర్ల ప్రక్రియ ప్రారంభించి జూలై లేదా ఆగస్టులో పంపిణీని ప్రారంభించేది. ఈ విధంగా 2016–17 నుంచి 2023–24 వరకు అంటే ఏడేండ్లలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న చెరువులు, కుంటలు, రిజర్వాయర్లలో 550 కోట్ల చేప, రొయ్య పిల్లలను విడుదల చేసింది. ఇందుకోసం సుమారు రూ. 523 కోట్లు ఖర్చు చేయడం గమనార్హం. ఈ పథకం ద్వారా రాష్ట్రంలో సుమారు రూ. 32వేల కోట్ల మత్స్య సంపద ఉత్పత్తి అయినట్టు మత్స్యశాఖ పేర్కొంది. ఉచిత చేప పిల్లల పంపిణీ పథకం అమలుపై › 2వ పేజీలో

## మనిషి మెదడుతో కంప్యూటర్!

- ప్రపంచంలోనే తొలి 'లివింగ్ కంప్యూటర్'
- అభివృద్ధి చేసిన స్విట్జర్లాండ్ శాస్త్రవేత్తలు
- చిప్‌కు బదులుగా మెదడు కణాల వినియోగం
- కంప్యూటర్ తయారీలో సరికొత్త విప్లవం
- విద్యుత్తు వాడకం 10 లక్షల వంతుకు తగ్గింపు



లండన్, జూన్ 9: మనిషి మెదడుతో కంప్యూటర్ తయారీనా? ఇదేదో సైన్స్ ఫిక్షన్‌లా ఉంది కదా.. కానీ దీన్ని నిజం చేసి చూపించారు స్విట్జర్లాండ్‌కు చెందిన శాస్త్రవేత్తలు. మనిషి మెదడు కణజాలంతో ప్రపంచంలోనే తొలి 'లివింగ్ కంప్యూటర్'ను తయారుచేసి సరికొత్త సాంకేతిక విప్లవానికి నాంది పలికారు. ఫైనల్‌స్పార్క్ అనే ఓ స్టార్టప్ కంపెనీకి చెందిన పరిశోధకులు 'బ్రెయినోవేర్' అనే కొత్త కంప్యూటర్‌ను అభివృద్ధి చేశారు. మానవ మెదడులోని న్యూరాన్లు, కంప్యూటర్ హార్డ్‌వేర్‌ను కలిపి దీన్ని › 2వ పేజీలో



## వికారాబాద్ అడవి నౌకాదళానికి

### వీఎల్‌ఎఫ్ స్టేషన్ కోసం ఏర్పాటు

**ప్రభుత్వం కేటాయించిన స్థలంలో సరిహద్దుల పనులు ప్రారంభం**

హైదరాబాద్, జూన్ 9 (నమస్తేతెలంగాణ): వికారాబాద్ అడవిలో భారత నౌకాదళం దేశంలోనే రెండో వీఎల్‌ఎఫ్ (వెరీ లో ఫ్రీక్వెన్సీ) కమ్యూనికేషన్ ట్రాన్స్‌మిషన్ స్టేషన్‌ను ఏర్పాటు చేయనున్నది. పూడూరు మండలంలో ఏర్పాటు చేయనున్న ఈ స్టేషన్ కోసం రాష్ట్ర ప్రభుత్వం వికారాబాద్ జిల్లా దామగుండం రక్షిత అటవీ ప్రాంతంలో 2,901 ఎకరాల అటవీభూమిని నేవీకి కేటాయించింది. తాజాగా ఆ భూమిని నౌకాదళం తమ అధీనంలోకి తీసుకున్నది. ఈ ప్రాంతం చుట్టూ సరిహద్దులు ఏర్పాటుచేసే ప్రక్రియను ప్రారంభించింది. 2027 చివరి నాటికి వీఎల్‌ఎఫ్ నిర్మించాలన్నది లక్ష్యం. వీఎల్‌ఎఫ్ స్టేషన్ కోసం తీసుకున్న అటవీభూముల చుట్టూ 27 కిలోమీటర్ల మేర నౌకాదళం నూతన రహదారిని నిర్మించనున్నట్టు సమాచారం. దామగుండం రిజర్వ్ ఫారెస్టు మధ్యలోంచి ప్రస్తుతం రోడ్డు సౌకర్యం ఉన్నది. వీఎల్‌ఎఫ్ స్టేషన్ నిర్మాణం నేపథ్యంలో భద్రతాపరమైన ఇబ్బందులు తలెత్తకుండా రాకపోకల విషయంలో మార్పులు చేయనున్నట్టు తెలిసింది. దామగుండం రక్షిత అటవీ ప్రాంతంలో భారీ సంఖ్యలో వన్యప్రాణులు ఉన్నాయి. ఈ అడవిలో 700 వరకు జింకలు ఉన్నట్టు అటవీశాఖ అంచనా వేస్తున్నది. వీటితోపాటు అడవి పందులు, కుందేళ్లు వంటివి కూడా ఉన్నాయి. ఇన్నాళ్లు అటవీశాఖ సంరక్షణలో ఉన్న ఈ ప్రాంతం ఇప్పుడు నౌకాదళం ఆధీనంలోకి వెళ్లింది. దీంతో వన్యప్రాణుల సంరక్షణ అనేది కీలకంగా మారింది. వికారాబాద్ అడవిలో వీఎల్‌ఎఫ్ సెంటర్ ఏర్పాటుకు భూమిని కేటాయించడాన్ని నిరసిస్తూ పరిసర ప్రాంతాల ప్రజలు ఆందోళలు చేసినప్పటికీ, ఈ ప్రక్రియ ముందుకే సాగుతుండటం గమనార్హం.

## మా ధాన్యం కొనేదెప్పుడు?

### ఎడ్లపల్లిలో కొనుగోలు కేంద్రం వద్ద రైతుల ఆందోళన

మల్హార్, జూన్ 9: జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హార్ మండలం ఎడ్లపల్లిలోని డీసీఎంఎస్ కొనుగోలు కేంద్రం వద్ద రైతులు ఆదివారం ఆందోళనకు దిగారు. కొనుగోలు కేంద్రంలో ధాన్యం సేకరణ సక్రమంగా జరగడం లేదంటూ నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. తేమ ఉన్నదని, లారీలు రావడం లేదనే కారణాలతో వడ్లు కొంటలేరని ఆరోపించారు. ఇప్పటికే వర్షాలతో మూడు, నాలుగుసార్లు ధాన్యం తడిసి ముద్దయిందని ఆవేదన వ్యక్తంచేశారు. నిర్వాహకులు బస్తాకు 4 కిలోల చొప్పున తరుగు తీస్తున్నారని అన్నారు. ఓ వైపు వర్షం వస్తుందేమోనని రోజూ భయపడాల్సి వస్తుందని పేర్కొంటున్నారు. కేంద్రం నిర్వాహకుడే దళారిగా మారి క్వింటాల్‌కు రూ.1,900 చొప్పున కొనుగోలు చేస్తున్నాడని విమర్శించారు. ప్రభుత్వ గిట్టుబాటు ధర రూ.2,200 ఉండగా, రూ.1,800 నుంచి రూ.1,900కు అమ్ముకోవడానికి సిద్ధమవుతున్నామని, మరికొందరు ఇప్పటికే అమ్ముకున్నారని చెబుతున్నారు. ఈ నిరసనలో రైతులు తోట సమ్మక్క విమల, రమ, రమక్క, నీలమ్మ, తిరుపతి, సమ్మయ్య, చంద్రయ్య, రాజసమ్మయ్య, బుచ్చన్న, రవీందర్ పాల్గొన్నారు.



**నెల రోజులైనా నా వడ్లు కొనలే..**

*నేను 200 ధాన్యం బస్తాలను నెల రోజుల కిందట కొనుగోలు కేంద్రానికి తీసుకొచ్చిన. నిర్వాహకులు ధాన్యం వైపు కన్నెత్తి కూడా చూడలే. దీంతో బయట ప్రైవేటు వ్యక్తులకు క్వింటాల్‌కు రూ.1,800 చొప్పున అమ్ముకున్న. కొనుగోలు కేంద్రం నిర్వాహకులపై అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకుంటలేరు.* **- బత్తుల వెంకటరాజం, రైతు, ఎడ్లపల్లి**

## గ్రామాల్లోనూ పరిశ్రమలు

- సెమీ అర్బన్, గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందేలా సరికొత్త పారిశ్రామిక విధానం
- ఎంఎస్‌ఎంఈల ప్రోత్సాహానికీ చర్యలు
- గ్రామీణ ప్రాంతాల్లో పరిశ్రమల స్థాపనకు పెట్టుబడిదారులు ముందుకు రావాలి
- ఆటా బిజినెస్ సెమినార్‌లో శ్రీధర్‌బాబు



హైదరాబాద్, జూన్ 9 (నమస్తే తెలంగాణ): గ్రామీణ ప్రాంతాల్లోనూ పరిశ్రమల స్థాపనకు చర్యలు చేపడుతున్నట్టు రాష్ట్ర పరిశ్రమలశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు చెప్పారు. పరిశ్రమలు హైదరాబాద్‌కే పరిమితం కాకుండా సెమీ అర్బన్, గ్రామీణ ప్రాంతాలకు విస్తరించడం ద్వారా వృద్ధి సాధించేందుకు సరికొత్త పారిశ్రామిక విధానాన్ని రూపొందిస్తున్నట్టు తెలిపారు. అభివృద్ధిని పెద్ద కంపెనీలకే పరిమితం చేయకుండా చిన్న, మధ్య › 2వ పేజీలో